99 రోజుల ప్రణాళికతో పట్టణ సమగ్రాభివృద్ధి

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శనివారం | 07 మార్చి , 2026 | పేజీలు : 05

రైతులకు విద్యుత్ సమస్యలు రావొద్దు

పలివెలలో నూతన విద్యుత్ నియంత్రిక పనులు పరిశీలించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

ప్రజాపక్షం/మునుగోడు : రైతులకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం విద్యుత్ అధికారులకు సూచించారు. శుక్రవారం మండలంలోని పలివెల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని తిరిగి వస్తుండగా,ఓ రైతు వ్యవసాయ బావి వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న విద్యుత్ నియంత్రిక (కంట్రోలర్) పనులను ఆయన స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా అక్కడున్న రైతులతో మాట్లాడి విద్యుత్ సరఫరా పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎదుర్కొంటున్న పలు విద్యుత్ సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించారు. రైతులు ఇబ్బందులు పడకుండా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని విద్యుత్ అధికారులకు ఆదేశించారు.రైతులకు నిరంతరం 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన సూచించారు.

చేతివృత్తుల కళల ప్రోత్సాహానికి మంచి అవకాశాలు

నల్లగొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ పిలుపు

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద చేతివృత్తుల కళల ప్రోత్సాహానికి మంచి అవకాశాలు ఉన్నాయని,అందువల్ల లబ్ధిదారులు కష్టపడి వ్యాపారాలను వృద్ధి చేసుకోవాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని బోయవాడ ఎస్ బి ఆర్ ఫంక్షన్ హాల్ లో సూక్ష్మ ,మధ్య, ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సంస్థ ఆధ్వర్యంలో 3 రోజులపాటు నిర్వహించనున్న ప్రధానమంత్రి విశ్వకర్మ లబ్ధిదారుల వాణిజ్య ప్రదర్శనను కలెక్టర్ ప్రారంభించారు.లబ్ధిదారులు ఏర్పాటు చేసిన వివిధ చేతి వృత్తులను పరిశీలించిన అనంతరం లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో చేతివృత్తుల కళాకృతుల ప్రోత్సాహంగా వ్యాపారాలను వృద్ధి చేసుకునేందుకు మంచి అవకాశం ఉందన్నారు. ఇందుకుగాను ప్రభుత్వం ద్వారా మొదటి విడుతన లక్ష రూపాయల రుణం మంజూరు చేయడం జరుగుతుందని, 18 నెలల్లో తీసుకున్న రుణం తిరిగి చెల్లిస్తే రెండవ విడత రెండు లక్షల రూపాయలను మంజూరు జరుగుతుందని చెప్పారు.జిల్లాలో సుమారు 3580 మంది లబ్ధిదారులు ఎంఎస్ ఎంఈ కింద దరఖాస్తులు చేసుకున్నారని, వారందరికీ శిక్షణ నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ ఎం ఈ సహాయ సంచాలకులు నవీన్,జిల్లా పరిశ్రమల మేనేజర్ సతీష్,ఎల్‌డిఎం శ్రామిక్ ,మెప్మా పీడీ శ్రీనివాస్,బీసీ సంక్షేమ అధికారి సంజీవ, పోస్టల్ సూపరింటెండెంట్, తదితరులు పాల్గొన్నారు.

పస్తులుండలేక పల్లెబాట

ప్రజాపక్షం/మోతె : మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పేదలు కూలీ పనులు వెతుక్కుంటూ సుదూర ప్రాంతాలైన ఆంధ్రకు మిర్చి, మినపశెను కూలీ నిమిత్తం వలసలు పోవడం తప్పడం లేదు. సుమారు 60 నుండి 70 సంవత్సరాల వయస్సులో సైతం కూలీ పనులు వెతుక్కుంటూ బతుకు జీవడా అంటూ బయలుదేరుతున్న తీరు కంట నీరు తెప్పిస్తున్నది. కన్న కొడుకులు అన్నం పెట్టక ఆకలి దప్పులను తీర్చే నాధుడు లేక గోసపడుతూ ఇల్లు ఫైలం అంటూ ఇంటి చుట్టు పక్కల వారికి జాగ్రత్తలు చెపుతున్న తీరు గ్రామంలో చూపరులను కంటనీరు పెట్టిస్తున్నది. పేదరికం పెద్ద శాపంలా వెంట తరుముతున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి అవకాశాలు కల్పించకుండా మీనమేషాలు లెక్కిస్తూ పేదల జీవితాలతో ఆటలాడుతున్నాయంటూ పలు ప్రజాసంఘాలు దుమ్మెత్తి పోస్తున్నాయి. కేంద్రాన్ని పాలించే పాలకులకు చీమకుట్టినట్లు కూడా లేదని విమర్శించడం కొసమెరుపు. ఇప్పటికైనా దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి నిరుద్యోగులకు ఉపాధి మార్గాలు కల్పించాలి, కూలి చేసుకునే సగటు మనుషులకు ఉపాధిని చూపించి వలస బతుకులకు భరోసా కల్పించాలని కోరుతున్నారు. పేర్ల మార్పుతో పేదల జీవితాలు మారవని పేదల పేరుతో ఎన్నికల మేనిఫెస్టో పెట్టిన అవి చదువుకోవడానికి, చెప్పుకోవడానికి పరిమితం అవుతున్నాయని పలువురు చర్చించుకుంటున్నారు. పేద ప్రజలను పావులుగా వాడుతూ పేదల జీవితాలకు బరోసా లేని పరిస్థితి నేడు మనకు ఇట్టే అర్థం అవుతుందని విమర్శకులు చెప్పుకుంటున్నారు. గత ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో దేశ వ్యాప్తంగా ప్రతి కుటుంబానికి ఒక సంవత్సరంలో 100 రోజులు పని కల్పించి వలసలు నివారణ చేయడం జరిగిందని నేడు అదే పరిస్థితి తీసుకరావాలని పేదలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

ఎర్రబెల్లి లింగమంతుల స్వామి జాతర నేటి నుండి ప్రారంభం

నాలుగు రోజులపాటు అంగరంగ వైభవంగా వేడుకలు – వేలాది భక్తుల రాక

ప్రజాపక్షం/నిడమనూరు : ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండవ అతిపెద్ద గట్టు జాతరగా పేరుగాంచిన నిడమనూరు మండలంలోని ఎర్రబెల్లి లింగమంతుల స్వామి జాతర శనివారం నుండి ప్రారంభమై మంగళవారం వరకు నాలుగు రోజులపాటు ఘనంగా నిర్వహించబడనుంది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సారి నిర్వహించే ఈ జాతరను యాదవులు అత్యంత భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు.

సూర్యాపేట సమీపంలోని దురాజ్‌పల్లి పెద్దగట్టు జాతర ఒక సంవత్సరం జరిగితే,తదుపరి సంవత్సరం ఎర్రబెల్లి లింగమంతుల స్వామి జాతర నిర్వహించడం చాలా కాలంగా కొనసాగుతున్న సంప్రదాయంగా ఉంది. సుమారు 300 సంవత్సరాల క్రితం ఎర్రబెల్లి గ్రామ సమీపంలోని గుట్ట వద్ద లింగమంతుల స్వామి వెలసినట్లు పూర్వీకులు చెబుతుంటారు.

జాతర చరిత్ర: యాదవుల పూర్వీకులు చెప్పిన కథనం ప్రకారం, చెంచు కులానికి చెందిన ఏనుబోతు నాయుడు కుటుంబంలో ఏడుగురు కుమారులతో పాటు జన్మించిన ఏకైక కుమార్తె మాణిక్యాల దేవి. ఆమెను కుటుంబ సభ్యులు ఎంతో ప్రేమతో పెంచుకున్నారు. ఆ సమయంలో గొర్రెల మందలతో అక్కడికి వచ్చిన పెదసోముడు, చిన్నసోముడు, వారి సోదరుడు లింగం (శివుడు) మాణిక్యాల దేవిని చూసి మనసుపడతారు. లింగం ఆమెను వివాహం చేసుకోవాలని కోరినా మాణిక్యాల దేవి నిరాకరిస్తుంది.దీంతో ఆగ్రహించిన లింగం తన మాయశక్తితో సృష్టించిన వరాహం (పంది) ద్వారా చెంచు గుడారాలను ధ్వంసం చేయిస్తాడు. దీనికి ఆగ్రహించిన మాణిక్యాల దేవి విల్లు బాణాలు పట్టుకుని వరాహాన్ని వెంబడిస్తుంది. అయితే అది దొరకకపోవడంతో అలసటతో, దాహంతో లింగం గొర్రెల మందలోని గొర్రెను హతమార్చి అక్కడే స్పృహ తప్పి పడిపోతుంది. ఆ సమయంలో లింగం తన దగ్గర ఉన్న సురాపానీయాన్ని తాగించి ఆమెను కాపాడి తరువాత వివాహం చేసుకున్నట్లు కథనం చెబుతుంది. ఈ సంఘటనను జాతర చివరి రోజు నేటికీ యాదవులు ప్రతీకాత్మకంగా ప్రదర్శించడం విశేషం.

జాతర కార్యక్రమాలు : మార్చి 7 శనివారం రాత్రి మందగంపలతో స్వామివారికి ప్రదర్శన,8న ఆదివారం సాయంత్రం తల్లి గంప ప్రదర్శన,9న సోమవారం తెల్లవారుజామున లింగమంతుల స్వామి మాణిక్యాల దేవి కళ్యాణ మహోత్సవం, ఎలమంచమ్మ బోనాలు, నైవేద్యం,10 మంగళవారం మాణిక్యాల దేవి గొర్రెల మంద ప్రవేశం కార్యక్రమాలు నిర్వహించనున్నారు.జాతరలో యాదవులు డాలు, కత్తులతో కొలింగ హలిం అంటూ చేసే యుద్ధ నృత్యాలు, శివసత్తుల శిగాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.ఈ జాతరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా నలుమూలలతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మన్నెం వెంకన్న, సర్పంచ్ గోని మధు తెలిపారు. జాతర సందర్భంగా నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ డిపోల నుండి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు వారు వెల్లడించారు.

స్వపరిపాలన దినోత్సవం

ప్రజాపక్షం/అర్వపల్లి : మండలంలోని కోమటిపల్లి ప్రాథమిక పాఠశాలలో సుపరిపాలన దినోత్సవం విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు వివిధ పాత్రలను వివిధ వేషాలు ధరించి వారికి కేటాయించిన పాత్రల్లో చక్కగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ నున్న యాదగిరి విచ్చేసి విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉల్లెదుల సైదులు, ఆర్ సృజన, పంచాయితీ కార్యదర్శి పి జ్యోతి, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు శివరంజని, పద్మ, యశోద, శిరీష పాల్గొన్నారు.

సిసిరోడ్డు పనులకు శ్రీకారం

ప్రజాపక్షం/చివ్వెంల : మండలంలోని ఉండ్రుగొండ గ్రామంలో సిసి రోడ్డు పనులకు శుక్రవారం ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డిలు పాల్గొని శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట నియోజక వర్గంలో గ్రామ గ్రామాన సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. అభివృద్ధి సంక్షేమంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుడిసె రామకృష్ణ, పిసిసి ఎస్‌సి సెల్ వైస్ చైర్మన్, మాజీ జడ్‌పిటిసి చింతమళ్ళ రమేష్, మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి పాల్గొన్నారు.

పెద్దిరెడ్డి గణేష్‌కు ధర్మనిధి సాహితీ పురస్కారం

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : తెలంగాణ సారస్వత పరిషత్ ప్రతి ఏటా వివిధ రంగాల్లో ప్రముఖులకు ప్రధానం చేసే ధర్మనిధి సాహితీ పురస్కారం సూర్యాపేట జిల్లాకు చెందిన ప్రముఖ కవి, రచయిత, సాంస్కృతిక కార్యకర్త పెద్దిరెడ్డి గణేష్‌కు ప్రకటించారు. తెలంగాణ సాంస్కృతిక వైభవానికి పాటుపడిన ప్రముఖుల పేరు మీద ఇచ్చే ఈ ధర్మనిధి పురస్కరాం బూర్గుల రంగనాథరావు పేరున పెద్దిరెడ్డి గణేష్‌కు ఇస్తున్నట్లు తెలంగాణ సారస్వత పరిషత్ కార్యదర్శి జె. చెన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఉగాది పురస్కారాల్లో భాగంగా ఈ పురస్కార ప్రధానం ఈనెల 17 సాయంత్రం పరిషత్ కార్యాలయం హైదరాబాద్‌లో, రాష్ట్ర ప్రముఖుల సమక్షంలో అందజేయనున్నట్లు తెలిపారు.

స్వపరిపాలన దినోత్సవం

ప్రజాపక్షం/అర్వపల్లి : మండలంలోని రామన్నగూడెం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపసర్పంచ్ లింగంపల్లి రవీందర్, పాఠశాల హెచ్‌ఎం నీరజ, రిటైర్డ్ హెచ్‌ఎం ధర్మయ్య పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని 17వ వార్డు అంబేద్కర్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ప్రజాపాలన ప్రగతి పాలనలో భాగంగా ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపులో ఆయన హాజరై మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య పరీక్షలు, శిభిరాలను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ హెల్త్ క్యాంపులో ఆర్థోపెడిక్, జనరల్ మెడిసన్, కంటి పరీక్షలు, గైనకాలజీకి సంబంధించిన వైద్యులు, చిన్న పిల్లల వైద్యులు అందరూ అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బైరబోయిన శ్రీదేవి శ్రీనివాస్, డాక్టర్ అమూల్య, అకౌంటెంట్ రవి, ఏఎన్‌ఎం పుష్పలత, సునీత, ధనమ్మ, జోష్ణ, కుమారి, టెక్నిషియన్ భార్గవి, ఎస్‌కె ఖాదర్, అజయ్, ఇరుగు కృష్ణ, కుంచం రాజు, అఖిల్, వినయ్ పాల్గొన్నారు.

కురియా ఫార్మా ప్రతినిధులకు సన్మానం

ప్రజాపక్షం/చిట్యాలః నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ. 2లక్షల20వేల విలువ గల ఫర్నిచర్‌ను అందజేసిన కురియా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం శుక్రవారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి, పాఠశాల పూర్వ విద్యార్థి ఆవుల రాఘవేందర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు వృత్తి నైపుణ్యాలను నేర్చుకోవాలని, పెద్ద లక్ష్యాలను పెట్టుకుని కష్టపడి చదవాలని సూచించారు. విద్యార్థులు గురువులు, తల్లిదండ్రుల పట్ల గౌరవాన్ని కలిగి ఉండి, క్రమశిక్షణతో ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు వల్లూరి మురళీకృష్ణ, చిక్కల వెంకట్, భువనగిరి జ్యోతి, సౌమితలను పాఠశాల నుండి సన్మానం పొందారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీఠం శ్రీధర్, గ్రామ ప్రముఖులు ఆవుల జానయ్య పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : ఈనెల 15న సూర్యాపేటలో జరుగు ప్రజానాట్యమండలి మూడవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిఎన్‌ఎం జిల్లా అధ్యక్షులు బచ్చలకూర రాంబాబు కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ భవన్‌లో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. ప్రజానాట్యమండలి తన ఆటపాట మాటలతో జనాన్ని చైతన్యవంతం చేస్తూ గత 83 సంవత్సరాలుగా ప్రజలలో నాలుకలాగా ఉంటూ వ్యవసాయ కార్మికుల, రైతుల, కార్మిక, కర్షక, విద్యార్థి, యువ జన సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ఉన్నదన్నారు. సూర్యాపేట పట్టణంలోని ఎంవిఎన్ భవన్‌లో జరిగే మహాసభలకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్టా నరసింహ, ఉపాధ్యక్షులు సాంబరాజు యాదగిరి, ప్రజావాయిజకారులు హాజరవుతారన్నారు. కవులు, కళాకారులు, జానపద భక్తి కళాకారులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు పిడమర్తి అశోక్, ప్రవీణ్ పాల్గొన్నారు.

పట్టణ పరిశుభ్రతకే మొదటి ప్రాధాన్యత

ప్రజాపక్షం/చండూరుః తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు మున్సిపల్ కార్యాలయం ప్రక్కన ఉన్న గెస్ట్ హౌస్ వద్ద ప్రజా ప్రతినిధులు , అధికారులు , మహిళా సంఘాల సభ్యులు ,మున్సిపల్ సిబ్బంది చండూరు పట్టణ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రతిజ్ఞ చేశారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 6వ తేది నుండి 15వ తేదీ వరకు 10 రోజులు మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో నిర్వహించే స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ ,పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్ పై రోజు వారిగా చేసే కార్యకలాపాలను మున్సిపల్ కమీషనర్ మల్లేశం వివరించారు. శుక్రవారం మొదటి రోజున మున్సిపల్ కమీషనర్ మల్లేశం తో కలిసి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు చీపురు పట్టి పట్టణ చౌరస్తాలో రోడ్లపై ఉన్న చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు ధశరథ , కమీషనర్ మల్లేశం , కౌన్సిలర్లు తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్ ,బుషిపాక వాసు, సామ సుజాత యాదవ్ రెడ్డి, జెల్ల ధనమ్మశ్రీను,కొండ్రెడ్డి మధు, కోడి సుష్మా వెంకన్న పాల్గొన్నారు.

నేడు చిట్యాలలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాపక్షం/చిట్యాలః నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ కె సత్య నరేష్, మున్సిపల్ చైర్మన్ పందిరి గీతారమేష్‌లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిబిరంలో స్త్రీ వ్యాధి నిపుణులు, జనరల్ మెడిసిన్, కన్ను, పిల్లలు, ఎముకలు, దంతాలు తదితర విభాగాలకు చెందిన ప్రముఖ వైద్యులు వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉదయం 9 గంటల నుండి ప్రారంభమయ్యే వైద్య సేవలను చిట్యాల పట్టణ ప్రజలు ఉపయోగించుకోవాలని

తడిపొడి చెత్తలను వేరువేరుగా అందించాలి

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : తడి పొడి చెత్తలను వేరుచేసి ప్రతి వీధిలోకి వచ్చే చెత్తను తీసుకెళ్ళే వాహనాలకు ప్రజలు అందించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది, మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని 42వ వార్డు ఇందిరాపార్కు వద్ద ప్రజాపాలన ప్రగతి పాలనలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ప్రతి ఇంట్లో రెండు రకాల చెత్తను తప్పనిసరిగా వేరు చేస్తేనే దాన్ని మళ్ళీ ఉపయోగంలోకి తెచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా వర్మి కంపోస్టులను వినియోగించుకోవాలన్నారు. చెత్తను డ్రైనేజీ, మోరి, బహిరంగ ప్రదేశాల్లో పడేయడం వల్ల దోమలు పెరిగి ప్రజలు రోగాలబారిన పడతారన్నారు. ఈ కార్యక్రమంలో మునిస్పల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, శానటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, కౌన్సిలర్ అంగిరేకుల నాగార్జున పాల్గొన్నారు.

జనగణనలో బిసి కులగణన చేయాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: దేశవ్యాప్తంగా జరగనున్న జాతి జనగణనలో బీసీ కులగణన చేపట్టాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులుగౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ బీసీల మూడు దశాబ్దాల పోరాట ఫలితంగా గత సంవత్సరం జనగణనతోపాటు కులగణనను కూడా చేపడ్తామని నిర్ణయం తీసుకున్నారని, కాని హోంమంత్రిత్వ శాఖ గెజిటెడ్ విడుదల చేసిన నోటిఫికేషన్‌లో వ్యక్తి కులంలో బీసీల కాల పట్టికను నియమించాలన్నారు. ఓబీసీ కాలాన్ని ప్రత్యేకంగా చేర్చకపోవడంతో దేశ వ్యాప్తంగా ఉన్న 70కోట్ల మంది బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. బీసీ కులగణన కూడా చేర్చాలని, లేకపోతే దేశవ్యాప్తంగా కులగణన బహిష్కరిస్తామన్నారు.

ప్రజాపాలన ప్రగతితో సమస్యలు పరిష్కారం

ప్రజాపక్షం/చిట్యాలః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికతో పట్టణంలోని నెలకొని ఉన్న సమస్యలు కొలిక్కి వచ్చే అవకాశాలున్నాయని నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీతారమేష్ అన్నారు. పట్టణంలో శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 12వ వార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రజలు పారిశుద్ధ్యం, వీధుల శుభ్రత విషయంలో పాలకవర్గానికి పూర్తిగా సహకరించాలని గీతారమేష్ సూచించారు. అంతకు ముందు మున్సిపల్ పాలకవర్గం, సిబ్బంది, ప్రజల చేత ప్రతిజ చేయించారు. వీధులను శుభ్రం చేసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన దండు శ్రీను, వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, కౌన్సిలర్లు నాగిళ్ళ సుధాకర్, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, జేరిపోతుల సత్యనారాయణ పాల్గొన్నారు.

వినియోగదారులకు నాణ్యమైన సేవలు

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్ రోడ్డులో విష్ణు కాంప్లెక్స్‌లో ఊరే సురేష్ ఏర్పాటు చేసిన శ్రీ సూర్య జ్యూస్ బార్, స్నాక్స్ సెంటర్‌ను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వినియోగదారులకు నాణ్యమైన జ్యూస్‌లను సరసమైన ధరలలో విక్రయించాలని అన్నారు. నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ కొడిదాల పద్మ వెంకటయ్య, వార్డు సభ్యులు బిజిలి లింగం, గంట మల్లేష్, బూడిద మల్లేష్, బత్తుల విజయ్, బక్కులయ్య పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; కొండమల్లేపల్లి గ్రామం లోని అన్ని వార్డులలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం 8వ వార్డులో పాడైపోయిన బోరు కు మరమ్మతులు చేయించి, నూతన బోరు ఏర్పాటు చేయించి ప్రారంభించారు. ఎండా కాలం దృష్ట్యా పట్ట ణంలో ఏ వార్డులో కూడా నీటి సమస్య రాకుండా చూస్తానని అన్నారు. 8వ వార్డు సభ్యుడు గంట మల్లేష్, బిజిలి లింగం, వస్కుల శ్రీను పాల్గొన్నారు.

పేదల పాలిట ఆపద్బాంధవుడు మహేందర్ రెడ్డి

ప్రజాపక్షం/రామన్నపేట :పేదల పాలిట ఆపద్బాంధవుడు బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి అని వెల్లంకి సర్పంచ్ ఇడెం రాధా శ్రీనివాస్ అన్నారు. గురువారం ఎడ్ల మహేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా గ్రామానికి బహుమతిగా గ్రామపంచాయతీ వద్ద రూ.65 వేల తన సొంత నిధులతో నీటి శుద్ధి యంత్రం మరియు శీతలీకరణ యంత్రాన్ని (వాటర్ ఫిల్టర్ &వాటర్ కూలర్) సర్పంచ్ ఇడెం రాధా శ్రీనివాస్ ఏర్పాటు చేసి బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి శిల్ప దంపతుల చేతుల మీదుగా ప్రారంభింపజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మిర్యాల రాజకుమార్, వార్డు సభ్యులు నరేష్, శాంతి, లింగయ్య, మల్లమ్మ పాల్గొన్నారు.

సర్పంచ్‌కి సన్మానం

ప్రజాపక్షం/రామన్నపేట : రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గరిక సత్యనారాయణను ఉపసర్పంచ్ మోటే రమేష్ , పాలకవర్గాన్ని రామన్న పేట నియోజకవర్గ సాధన సమితి గౌరవ అధ్యక్షులు రెబ్బాసు రాములు ఆధ్వర్యంలో శాల్వాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచ్ గరిక సత్యనా రాయణ సాధన సమితి గౌరవ అధ్యక్షులు రెబ్బసు రాములును సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియో జకవర్గ సాధన సమితి నాయకులు గడ్డం యాదగిరి, బందెల అశోక్, ఎండి ఇమామ్ సాబ్, నకిరేకంటి నరేష్, పెండెం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

చీపురు పట్టిన తహసీల్దార్

ప్రజాపక్షం/నిడమనూరు: మిషన్ 99 రోజుల ప్రణాళిక ద్వారా ఈనెల 6 నుండి 12 జూన్ 2026 వరకు నిర్వహించనున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు నిడమనూర్ తహసీల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ జంగాల కృష్ణయ్య తో పాటు కార్యాలయ సిబ్బంది చీపురు పట్టి తాహసిల్దార్ కార్యాలయంలో దుమ్మును దులిపి పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది.

పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేయాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పెండింగ్‌లో ఉన్న బీసీ విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను తక్ష ణమే విడుదల చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. శుక్రవారం ఆయన సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్‌ను కలిసి వినతిపత్రం అందించి మాట్లాడారు. రాష్ట్రంలో పేద విద్యార్థులు ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి విద్యనభ్యసిస్తున్నారని, వారికి చెల్లించాల్సిన ఫీజు బకాయిలను ఇప్పటివరకు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు పరీక్షల సమ యంలో తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారని అన్నారు. ఫీజు చెల్లిస్తేనే కళాశాల యాజమాన్యాలు హాల్ టికెట్స్ ఇస్తామని లేకపోతే హాల్ టికెట్స్ ఇవ్వ మని విద్యార్థులను బెదిరిస్తున్నారని అన్నారు. అదేవి ధంగా కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థులకు కళాశా లల యామాజాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోలేని పరిస్థితి

నెలకొందన్నారు. ప్రభుత్వం గాంధీ విగ్రహానికి రూ.5వేల కోట్లు ఖర్చు చేస్తూ పేద విద్యార్థులు చదు వుకునే చదువులకు మాత్రం ఎందుకు నిధులు విడు దల చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ఇప్పటి కైనా ప్రభుత్వం ఫీజు బకాయిలను విడుదల చేసి పేద విద్యార్థులను ఆదుకోవాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో జక్క నాగేశ్వర్‌రావు, పోలగాని వెంకటేష్‌గౌడ్, ఎర్రబెల్లి గంగాధర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కెఎన్ఎం కళాశాలలో ప్రజాపాలన - ప్రగతి నివేదిక

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం స్థానిక కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ మలిగి రెడ్డి భీమార్జున్‌రెడ్డి, నోడల్ అధికారి పి.నాగరాజు ప్రారంభించి మాట్లాడారు. మొదటి పది రోజుల పాటు ప్రణాళికను తయారు చేసుకోని కమిటీల ద్వారా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంద న్నారు. కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విధానాలు ప్రజ లకు చేరువకావడంతోపాటు కళాశాలలు, విద్యాసం స్థల్లో సేవలను మెరుగుపరచాలని ప్రభుత్వం లక్ష్యం గా పెట్టుకుందని, విద్యార్థుల హాజరు, విద్యా ప్రమా ణాలను మెరుగుపరచడం, శుభ్రత కార్యక్రమాలను నిర్వహించడం, పెండింగ్ ఫైల్స్, పరిపాలన పనుల

ను త్వరగా పూర్తి చేయడం, కళాశాలలో మౌలిక సదు పాయాల అభివృద్ధి చేసి విద్యార్థులకు మంచి సౌక ర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఎన్‌సీసీ, ఎస్ఎస్ఎస్ విద్యార్థులు కళాశాల ఆవరణను శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికా రులు శ్రీనివాస్‌రావు, స్వప్న, ఎన్‌సీసీ సీటీవో నరేష్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధిపై చిత్తశుద్ధి లేని పాలకులు..

ప్రజాపక్షం/భువనగిరి : జిల్లా అభివృద్ధిపై చిత్తశుద్ధి పాలకులకు చిత్త శుద్ధి లేదని, ఉత్సవ విగ్రహాలుగా యంఎల్ఏలు ఉన్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ తెలిపారు. శుక్రవారం భువనగిరిలోని సుందరయ్య భవనంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లా డుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో అనేక సమ స్యలు పెండింగ్‌లో ఉన్నాయని రోజులు గడుస్తున్న పాలకులు మారుతున్న జిల్లా అభివృద్ధిలో మాత్రం పురోగతిలో లేదని అన్నారు. జిల్లా ఏర్పడి పది సంవ త్సరాలు గడుస్తున్న మౌలిక సమస్యలు ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయో జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రజలకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారం, సార వంతమైన భూములున్న సరైనా సాగు నీటి వసతులు లేక పంట భూములు బీళ్లుగా మారుతున్నాయని ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న బస్వాపురం ప్రాజెక్టు పనులు నిధులు లేక పూర్తి కావడం లేదన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమ డుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు పాల్గొన్నారు.

నకిలీ మందులు అమ్మిన మెడికల్ షాపులపై కఠిన చర్యలు

ప్రజాపక్షం/గరిడేపల్లి: ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతూ నకిలి మందులు విక్ర యించే మెడికల్ షాపు యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని డ్రగ్స్ ఇన్స్ పెక్టర్ సురేందర్ హెచ్చరించారు. నకిలి మెడిసిన్ అమ్మి ప్రజలను మోసం చేసే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. శుక్రవారం మండలంలోని పొనుగోడు గ్రామంలో శ్రీరామ మెడికల్ జనరల్ స్టోర్‌పై డ్రగ్స్ ఇన్స్‌పెక్టర్ అకస్మిక తనిఖీలు నిర్వహిం చారు. ఈసందర్భగా షాపులో నిల్వ ఉంచిన ఔషధా లను పరిశీలించి నివేదికను ఉన్నతాధికారులకు పంపి నట్లు తెలిపారు. మెడికల్ షాపులో నకిలి మందులు, ప్రభుత్వం నిషేదించిన చిన్న పిల్లల దగ్గు టానిక్‌ను విక్రయిస్తున్నారని వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో అధి కారులు తనిఖీలు చేపట్టారు. ప్రజల ఆరోగ్యాన్ని

పట్టించుకోకుండా లాభాల కోసం ఇలాంటి ప్రమాద కర నకిలి మందులు విక్రయించడం తీవ్రమైన నేర మని అన్నారు. నకిలి మందులు అమ్ముతూ ప్రజల ప్రాణాలతో ఆటలాడితే కఠినచర్యలు తప్పవని హెచ్చ రించారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, అనుమానస్పందంగా ఉన్న మెడికల్ షాపులపై వెంటనే డ్రగ్స్ విభాగానికి ఫిర్యాదు చేయాలన్నారు.

నీటి సమస్య తలెత్తకుండా జాగ్రతలు

ప్రజాపక్షం/చండూరుః చండూరు మున్సిపాలిటీలో నీటి సమస్య తలెత్తకుండా ముందస్తూ జాగ్రతలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 6,3,9 వ వార్డులలో నీటి సమస్య ఉన్నందున వేసవి కాలములో ప్రజలకు నీటి సమస్య రాకుండా కొత్త బోరులు వేయిం చడం జరిగిందని అన్నారు. అందులో భాగంగా శుక్రవారం వార్డు ప్రజలకు కొత్త బోర్లకు మోటర్లు భిగించి నీటి సమస్య తలెత్తకుండా అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ భూతరాజు దవరథ , కమీషనర్ మల్లేశం , కౌన్సిల్ సభ్యులు తేలుకుంట్ల రాజకు మారి చంద్రశేఖర్ , వాసు, సామ సుజాత యాదవ రెడ్డి, జెల్ల ధన మ్మ శ్రీను కొండ్రెడ్డి మధు, కోడి సుష్మా వెంకన్న పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత

ప్రజాపక్షం/రామన్నపేట : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ విద్యార్థులు తమ పరిసరాలలో చెత్త వేయడం, వేయనీయకపోవడం వంటి పనులు చేయడం వల్ల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండడానికి దోహదపడుతాయని అన్నారు. విద్యార్థులతో పాటు అధ్యాపకులు కూడా ఈ 99 రోజుల కార్యక్రమాల్ని విజయవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్ర మంలో వైఎస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.వెంకటేశ్వరరావుతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమాజంలో ఫార్మసిస్ట్ పాత్ర కీలకం

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరు గైన వైద్య సేవలు అందేలా చూడటంలో, ఔషధాలపై సరైన అవగా హన కల్పించడంలో ఫార్మసిస్ట్ పాత్ర కీలకమని విజ్ఞాన్స్ యూనివ ర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వరరావు అన్నారు. శుక్రవారం నేషనల్ ఫార్మసీ ఎడ్యుకేషన్ డేను పురస్కరించుకుని యాదాద్రి భువ నగిరి జిల్లా, భూదాన్ పోచంపల్లి మండలం, దేశ్ముఖీలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్మెట్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరానికి అబ్దుల్లాపూర్మెట్ ప్రజల నుంచి విశేష స్పందన లభిం చింది. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్మెట్ గ్రామ సర్పంచ్ మందు గుల విజయ శ్రీశైలం గౌడ్, అధ్యాపక బృందం, విద్యార్థులు, సిబ్బంది , స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాపక్షం/వలిగొండ : వలిగొండ మండల పరిధి లోని బీర్ల ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో నరసాపురం గ్రామం లో గుంజ యాదమ్మ మర ణించారు. వారి మరణం పట్ల వారి కుమారుడు గుంజ రాజుకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5000 ఆర్థిక సహాయం అందజేసి ఆ కుటుంబానికి సాను భూతి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కావటి నరేష్, మాజీ సర్పంచ్ కాబట్టి మచ్చగిరి, సోషల్ మీడియా కన్వీనర్ కావటి సత్యనారాయణ, సిపిఐ నాయకులు స్వామి పాల్గొన్నారు.

ఉద్యమం రిజిస్ట్రేషన్‌తో సులభంగా బ్యాంకు రుణాలు

ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ : ఉద్యమం రిజిస్ట్రేషన్ ద్వారా సులభంగా బ్యాంకు రుణాలు పొందవచ్చని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ సురేష్, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ బెనర్జీ, బాలెంల కెనరా బ్యాంక్ మేనేజర్ వీరేంద్రలు అన్నారు. శుక్రవారం మండలంలోని బాలెంల రైతు వేదికలో ప్రజలకు ఉద్యమం రిజిస్ట్రేషన్ ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ ద్వారా చిన్న వ్యాపారులు బ్యాంకు రుణాలతోపాటు, ప్రభుత్వ సబ్సిడీలు పొందే అవకాశం ఉందన్నారు. వివిధ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందడం, శిక్షణ, మార్కెటింగ్ సహాయం వంటి అనేక ప్రయోజనాలు లభిస్తాయన్నారు. గ్రామీణ యువత, మహిళలు, చిన్నవ్యాపారుల అభివృద్ధికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇడిసి మేనేజర్ నరేష్, రాజు, ప్రసాద్, రైతులు, యువత, మహిళలు పాల్గొన్నారు.

స్త్రీ శక్తి భవనానికి శంకుస్థాపన

ప్రజాపక్షం/కోదాడ రూరల్ : మండలంలోని దోరకుంట గ్రామంలో శుక్రవారం నూతనంగా శాంక్షన్ అయిన స్త్రీ శక్తి భవనానికి దోరకుంట గ్రామ సర్పంచ్ పాలకి సురేష్ భూమి పూజ, శంకుస్థాపన చేశారు. అనంతరం నెమలిపురి సి.సి. రోడ్‌కు శంకు స్థాపన చేసి ఆయన మాట్లాడుతూ కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో దోరకుంట గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా గ్రామాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పత్తిపాక రమాదేవి, మహిళా సంఘాల అధ్యక్షులు నీలవేణి, ఫాతిమా, గ్రామ పంచాయితీ వార్డు మెంబర్లు కస్పరాజు ఉపేంద్ర, షేక్ హామీనా, దాసరి ఉమ, పత్తిపాక రాము తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి

ప్రజాపక్షం/నూతనకల్ : ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని మండల వైద్యాధికారిని డాక్టర్ కీసర ఆశ్రిత రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని గుండ్లసింగారం కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చరణ్ నాయక్, పాఠశాల ప్రత్యేక అధికారి మాధవి, వైద్యసిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్ధనగ్న ప్రదర్శన

ప్రజాపక్షం/తుంగతుర్తి : మండలంలోని కొత్తగూడెం గ్రామంలో కొత్తగూడెం నుండి గోరెంట్ల వరకు రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ నాయకులు అర్ధనగ్న ప్రదర్శన చేసి నిరసన తెలిపారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే కిషోర్ ప్రతిపాదనలో రోడ్డు మంజూరి కావడం జరిగిందని ఆ తరువాత కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన ఎమ్మెల్యే మందుల సామేల్ హడావుడిగా శంకుస్థాపన చేసి రెండేండ్లయిన ఇంతవరకు పనులు ప్రారంభించకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉగండగాని రాములు గౌడ్, మట్టిపెల్లి శ్రీశైలం, మేడదుల రమేష్, మహేష్, సింహాద్రి, కరుణాకర్ పాల్గొన్నారు.

మౌళిక సదుపాయల కల్పనే లక్ష్యంగా పనిచేయాలి

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని 28 వార్డులోని ప్రజలకు కావాల్సిన మౌళిక వసతుల కల్పనే లక్ష్యంగా ఆయా ఆ వార్డు కౌన్సిలర్లు శక్తివంచన లేకుండా కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాసగౌడ్ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని 20 వార్డులో చైర్మన్ అధ్యక్షతన జరిగిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంను ప్రారంభించారు. 20 వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్‌రావు, కమిషనర్ శ్రీనివాసులు, పలువురు కౌన్సిలర్లు, అన్ని విభాగాల అధికారులు, మెప్మా సిబ్బంది , పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

అర్థమెటిక్ రీజనింగ్‌లో శిక్షణ

ప్రజాపక్షం/రామన్నపేట : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేటలో టిఎస్ కెసి ఆధ్వర్యంలో రెండు రోజుల అర్థమెటిక్, రీజనింగ్‌లో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విషయ నిపుణులు భాస్కర్ విద్యార్థులకు రెండు రోజుల శిక్షణ ఇచ్చారు. పోటీ పరీక్షల్లో అర్థమెటిక్ రీజనింగ్‌కు ఉన్నటువంటి ప్రాధాన్యత దృష్టిలో ఉంచుకొని ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులకు వీటి పట్ల మరింత నైపుణ్యాన్ని పెంపొందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ ఇలాంటి శిక్షణా కార్యక్రమాలవల్ల విద్యార్థులు మరింత నైపుణ్యాన్ని పెంపొందించుకోవడమే కాకుండా పోటీ పరీక్షల్లో విజేతలుగా రాణించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, టీఎస్ కెసి కోఆర్డినేటర్ డాక్టర్ పి.బ్రహ్మం, మెంటార్ వి.నాగరాజుతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపక్షం/తుంగతుర్తి : విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ క్రాంతి కుమార్ అన్నారు. శుక్రవారం తుంగతుర్తి పోలీసుల ఆధ్వర్యంలో మండలంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నందు పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న సందర్భంగా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, మోటివేషన్ కల్పించడం కోసం విద్యార్థినీలకు లక్ష్యాలు సాధించడం అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యం ఏర్పాటు చేసుకొని చదువాలని లక్ష్యం కోసం నిరంతర కృషి సాధన చేయాలని కోరారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు ఆందోళన చెందకుండా ఒత్తిడికి గురవ్వకుండా మనసుపెట్టి చదవాలని మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరారు.

పురాణ పద్ధతిలో వివాహం.. ఆర్గానిక్ వంటకాలతో అతిథులకు ప్రత్యేక విందు

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : నాగెండ్ల మేఘనా రెడ్డి కౌటిల్య వివాహం శుక్రవారం పట్టణంలోని లక్ష్మి గార్డెన్‌లో సంప్రదాయబద్ధంగా,పురాణ పద్ధతిలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల నడుమ ఘనంగా జరిగింది. ఈ వివాహం ప్రత్యేకత ఏమిటంటే, మొత్తం కార్యక్రమాన్ని పర్యావరణహితంగా నిర్వహించడం. వివాహానికి పెద్ద సంఖ్యలో బంధుమిత్రులు తరలివచ్చి వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమం అనంతరం అతిథులకు ఆర్గానిక్ పదార్థాలతో తయారుచేసిన పిండి వంటలు,భోజనాలు, వివిధ రకాల సాంప్రదాయ ఆహారాలను వడ్డించారు. నల్లగొండలో ఇంత పెద్ద స్థాయిలో ఆర్గానిక్ ఆహారంతో వివాహ విందు ఏర్పాటు చేయడం ఇదే తొలి సారి కావడం విశేషం.అలాగే వివాహానికి అవసరమైన అలంకరణ సామగ్రి కూడా పర్యావరణహితంగా ఎండు గడ్డి, కొబ్బరి ఆకులు, పూలతో తయారు చేసి ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ వినియోగం లేకుండా పూర్తిగా ప్రకృతి స్నేహపూర్వకంగా కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా తెలంగాణ మట్టి మనిషి పాండురంగారావు మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ అత్యవసరంగా మారిందన్నారు. అభివృద్ధి పేరుతో మనుషులు ప్రకృతిని నాశనం చేస్తున్నారని, గత శతాబ్ద కాలంలో భూమిపై జరిగిన నష్టం ఎన్నడూ జరగలేదని పేర్కొన్నారు.

హరీష్‌రావును కలిసిన కౌన్సిలర్ రుప్లానాయక్

ప్రజాపక్షం/దేవరకొండ; దేవరకొండ మున్సిపాలిటి 16వ వార్డు కౌన్సిలర్ కేతావత్ రుప్లానాయక్ శుక్రవారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎంఎల్ఏ హరీష్‌రావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా 16వ వార్డు కౌన్సిలర్‌గా బిఆర్ఎస్ విజయం గురించి చర్చించడం జరిగింది. అనంతరం కౌన్సిలర్ రుప్లానాయక్‌ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాధవరం నరసింహారావు, సోమలు, శ్రీధర్‌రావు పాల్గొన్నారు.

విద్యతోపాటు ఆట పాటలు నేర్పించాలి

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : విద్యార్థులకు విద్యతోపాటు ఆట, పాటలు నేర్పించి తల్లిదండ్రుల మన్ననలు పొందాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. గురువారం రాత్రి సూర్యాపేట పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన వైష్ణవి స్కూల్ యానివల్ డే సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించినప్పుడే పిల్లలు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు. తల్లిదండ్రులు పిల్లలు ఇష్టపడే చదువునే ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ యాద కిరణ్, ప్రిన్సిపాల్ స్వప్న, కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నామ అరుణ, రాపర్తి శ్రీనివాస్, వివిధ స్కూల్ కరస్పాండెంట్లు వెంకటేశ్వర్లు, హరి, శ్రీనివాస్, సతీష్, వనీల్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: పట్టణ పరిధిలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఫణిగిరి సీతరామ చంద్రస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న ఇందిర మోడల్ హౌజింగ్ కాలనీలో ఇల్లు అందజేయాలని జనసేన పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రాలు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా జనసేనపార్టీ ఉపాధ్యక్షులు బొంగునూరి మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, తెలంగాణ ఇన్‌ఛార్జి శంకర్‌గౌడ్ అదేశాలతో రాష్ట్ర నాయకులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌ఛార్జి మేకల సతీష్‌రెడ్డి సూచనల మేరకు హుజూర్‌నగర్ జనసేన పార్టీ నాయకులు గాజనబోయిన సేదులు యాదవ్, షేక్ హసన్‌మియాల ఆధ్వర్యంలో ప్రతి పేదవాడికి ఇళ్లను కేటాయించాలని హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ బండి కవిత లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ముల్కలపల్లి మట్టయ్య, లక్షిమళ్ల రమేష్, తోట ఆకాష్, రాజేష్, కోడి మధు, సుధీర్, బండారు మహేష్ పాల్గొన్నారు.

ఇరాన్‌పై దాడులను ఖండించండి

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయిల్ దేశాల సంయుక్త సామ్రాజ్యవాద దాడులను ఖండించాలని ప్రజలకు ప్రజాస్వామిక వాదులకు సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ విజ్ఞప్తి చేశారు. అమెరికన్ సామ్రాజ్యవాద దాడులను నిరసిస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్ వద్ద ట్రంప్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపి మాట్లాడారు. అరబ్ దేశాలలో ఉన్న ఆయిల్, సహజ వాయువులను దోచుకొనుట కొరకు ట్రంప్ కుట్రలు పన్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కారింగుల వెంకన్న, కొత్తపల్లి రేణుక, ఎర్ర అఖిల్ కుమార్, పేర్ల నాగయ్య, గొడ్డలి నర్సయ్య, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణ తలంబ్రాల కోసం బుకింగ్ చేసుకోవాలి

రూ.151 రూపాయలు చెల్లించి రసీదు పొందాలి
డిపో మేనేజర్ శ్రీనివాసరావు

ప్రజాపక్షం/కోదాడ: భద్రాచలంలోని శ్రీ సీతారాముల కళ్యాణ తలంబ్రాలను పొందేందుకు తెలంగాణ ఆర్టీసీ చేపడుతున్న కళ్యాణ తలంబ్రాల బుకింగ్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ డిపో మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం కోదాడలోని బస్ డిపోలో సీతారాముల కళ్యాణ తలంబ్రాల పోస్టర్‌ను ఆయన విష్కరించి మాట్లాడారు. ఈనెల 27 నుంచి శ్రీ రామనవమి అనంతరం స్వామి వారి కళ్యాణ తలంబ్రాలను బుకింగ్‌చేసుకున్న వారికి ఆర్టీసీ సిబ్బంది ఇంటింటికి తలంబ్రాల ప్యాకెట్లు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్గో మార్కెటింగ్, ఎగ్జిక్యూటివ్ మేనేజర్ నాగేశ్వరరావు తో పాటు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు. భద్రాద్రి తలంబ్రాల కోసం బుకింగ్ చేసుకోవాల్సిన వారు 96669 31799, 91542 98693 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

పెళ్లి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే

ప్రజాపక్షం/రామన్నపేట : రామన్నపేట మండలం నీర్నాముల గ్రామానికి చెందిన ఆవుల భగవంతు కుమార్తె వివాహం రామన్నపేట పట్టణ కేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్‌లో జరగగా అట్టి వివాహము నకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆవుల నరేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లం సతీష్, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు ఆవుల శ్రీధర్, వార్డు మెంబర్ చిన్నపాక రమేష్, ఆవుల లక్ష్మీ నారాయణ, సల్ల శ్రీనివాస్, ఆవుల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

ప్రజాపక్షం/తుర్కపల్లి : మండలంలోని గోపాలపురం గ్రామం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం గ్రామ సర్పంచ్ పుట్ట సాయిలు విద్యార్థులకు అందజేసే మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ చేశారు. వంట నాణ్య తను పరిశీలించి, పాఠశాలలో విద్యార్థుల మౌలిక సదు పాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్ర మంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కొమిరిశెట్టి బాల రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు, ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

రామానుజాచార్యులు జయంతి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: స్వర్గీయ లయన్స్‌క్లబ్ గవ ర్నర్ ముడుంబై రామానుజాచార్యులు జయంతిని మండలంలోని తుంగపాడు జడ్పీహైస్కూల్‌లో శుక్ర వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజాచార్యులు సతీమణి మంగతాయారు పాఠశా లలోని పదవ తరగతి విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.80విలువగల పరీక్షా సామాగ్రిని రిటైర్డ్ హెచ్ఎం క్యామ వెంకటేశం ద్వారా అందించారు. కార్యక్రమంలో కంచగంట్ల లింగయ్యయాదవ్, మచ్చ నాగరాజు, శ్రీవాణి, శ్రీనివాస్‌యాదవ్, శ్రీనునాయక్, జానయ్య, అనిత తదితరులు పాల్గొన్నారు.

మహిళల కోసం ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 8న నల్లగొండలోని ఐఎంఏ హాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించనున్నట్లు ఐఎంఏ ప్రెసి డెంట్ డాక్టర్ రమేష్ , స్పోర్ట్స్ అండ్ కల్చరల్ చైర్మన్ డాక్టర్ పుల్లారావు కోరారు. హైదరాబాద్‌కు చెందిన రేనోవా సెంచరీ హాస్పిటల్, ఐఎంఏ నీలగిరి సంయుక్త ఆధ్వర్యంలో ఈ క్యాంప్ నిర్వహిస్తున్నా రని చెప్పారు.ఈ క్యాంప్‌కు నల్లగొండ తొలి మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజర వుతారని పేర్కొన్నారు. రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్‌కు సంబంధించిన మమ్మోగ్రామ్, థర్మో గ్రామ్, పాప్ స్మియర్ పరీక్షలు ఉచితంగా నిర్వహి స్తారని తెలిపారు. నల్లగొండతో పాటు పరిసర గ్రామాల మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ విలేకరుల సమావేశంలో రేనోవా సెంచరీ హాస్పిటల్ ప్రఖ్యాత వ్యాధి నిపుణులు డాక్టర్ ప్రపుల్ కుమార్, ఐఎంఏ జనరల్ సెక్రెటరీ డాక్టర్ కె విజయ్ కుమార్, ట్రెజరర్ డాక్టర్ గాజుల ప్రవీణ్, డాక్టర్ అనిత రాణి తదితరులు పాల్గొన్నారు.

బిసి రిజర్వేషన్లపై పార్లమెంట్‌లో ప్రైవేట్ బిల్లు పెట్టాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో ప్రైవేట్ బిల్లు ప్రవేశపె ట్టాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన ఏఐసీసీ ఓబీసీ సెల్ ఛైర్మన్ అనిల్ జైహింద్ యాదవ్ ను కలిసి విజ్ఞప్తి చేసి మాట్లాడారు. జనాభా దామాషా ప్రకారం బీసీ లకు రావాల్సిన వాటా దక్కనీయకుండా రాష్ట్రంలో కొంతమంది అడ్డుపడుతున్నారని , ఈ విషయాన్ని రాహుల్‌గాంధీ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 50శాతం అవకాశం కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. మొదటి నుంచి పార్టీ కోసం పనిచేసిన బీసీలకు కాకుండా పార్టీలు

మారి వచ్చిన అగ్ర కులాలకు అగ్ర తాంబూలం కేటా యిస్తూ కార్పోరేషన్ ఛైర్మన్లు కేటాయిస్తున్నారని పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీని నమ్ముకున్న బీసీలకు మాత్రం మొండి చేయి చూపిస్తున్నారని ఆయన అన్నారు.

పరిసరాల పరిశుభ్రతలో పాలకులు

ప్రజాపక్షం/హాలియా: ప్రజా పాలన ప్రగతి ప్రణా ళిక కార్యక్రమంలో పాలకులు పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా మొదటి రోజు శుక్రవారం హాలియాలోని అన్ని వార్డుల్లో ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిలు కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించారు. మొదటి రోజు అన్ని వార్డులో పరిసరాల పరిశుభ్రత కార్యక్ర మాన్ని దిగ్విజయంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్, కౌన్సిలర్లు అన్నపూర్ణ సైదులు, కడమంచి ప్రమీల శ్రీనివాస్, చిట్టిపోలు శ్రీదేవి కరుణాసాగర్, యేసు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడివో కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఎంపిడివో కార్యాలయం చూట్టు ఉన్న ప్రదేశాలలో ఎంపిడివో చంధీరాణి, తహశీల్దార్, ఎంపివో సిబ్బందితో కలిసి శ్రమదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్ర మంలో ఎంపివో సలీం, సీనియర్ అసిస్టెంట్ మల్లయ్య, ప్రభాకర్‌రెడ్డి, దేవేందర్, పంచాయతీ సెక్ర టరీ మునివర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/నకిరేకల్ : ప్రజా పాలన ప్రగతి ప్రణా ళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శాలిగౌ రారం మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాల యాన్ని సిబ్బంది తో కలిసి తహసీల్దార్ బిట్ల వరప్ర సాద్ శుభ్రం చేశారు. ఆర్ ఐ లు అజారుద్దీన్, రఫీ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : రాష్ట్ర ప్రభుత్వం చెప్పటిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపాలిటీ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సిబ్బంది పాలకవర్గం నాయకులు పట్టణ కేంద్రంలోని నేతాజీ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపా లిటీ కమిషనర్ అంజన్ రెడ్డి కౌన్సిలర్లు అధికార సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎడమ కాలువలో గల్లంతయిన మరో యువకుడి మృతదేహం లభ్యం

ప్రజాపక్షం/హాలియా: హాలియాలో మంగళవారం హోలీ రోజు ఎడమ కాలువలు గల్లంతైన యువకుడు బబ్లు చారి మృతదేహం శుక్రవారం దేవులపల్లి చెరువు వద్ద లభించింది. గత నాలుగు నుంచి ఎడమ కాలువలో గల్లంతైన కన్నకుంట్ల బబ్లు చారి గురించి గాలింపు చేపట్టగా శుక్రవారం పెద్దదేవులపల్లి చెరు వులో బబ్లు చారి మృతదేహం లభ్యమైనట్లు హాలియా ఎస్సై సాయి ప్రశాంత్ తెలిపారు. చెరువులో లభిం చిన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సాగర్

కమలా నెహ్రూ ఆసుపత్రికి తరలించి అనంతరం మృత దేహాన్ని కుటుంబ సభ్య లకు అప్పచెప్పినట్లు ఎస్సై చెప్పారు. గత నాలుగు రోజుల క్రితం ఎడమకాలు వలో గల్లంతైన బబ్లు చారి ఎలాగైనా తిరిగి వస్తాడన్న కన్నవారి కలలు కల్లల య్యాయి. చేతికి ఎదిగి వచ్చిన కుమారుడు ఇలా అక స్మాత్తు ప్రమాదంలో మృత్యువాత పడి వారి ఆశలు అడియాశలు కావడంతో మృతదేహాన్ని చూసి వారు రోదిస్తున్న తీరు చూపర్లను కంటతడి పెట్టించాయి.

ట్రస్మా పట్టణ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ట్రస్మా నూతన కమిటీని పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో శుక్రవారం ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షు లుగా అనంతుల సోమయ్య, ప్రధాన కార్యదర్శిగా పెంటరాజు నీరజ, కోశాధికారిగా సుద్దుల సైదులు, వైస్ ప్రెసిడెంట్‌గాత జెర్రిపో తుల రవికుమార్, బచ్చు హరినాథ్‌లు, జాయింట్ సెక్రటరీగా రమా వత్ భీమ్లా, లెంకల రాజు, మహిళా ప్రతినిధులుగా కోమటిరెడ్డి చంద్రకళ, రెబల్లి పుష్పలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీపతి శ్రీని వసా అధ్యక్షతన జరిగిన ఎన్నికలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి అమరేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు మారుతి అమరేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ ప్రైవేట్ స్కూళ్లలో సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కెకె.జయరాజన్, తిమ్మారెడ్డి, అప్పల పాండురంగా, కట్టా అనిత, సురేష్, వెంకన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

మాదిగ ఉద్యోగుల కృతజ్ఞత సభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/నకిరేకల్ : నకిరేకల్ నియోజక వర్గ మాదిగ,మాదిగ ఉపకులాల ఉద్యోగులు నిర్వహించనున్న ముఖ్యమంత్రి కృతజ్ఞత సభ పోస్టర్‌ను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్క రించారు. తహసీల్దార్ యశ్వంత్ రాజ్ ముఖ్యమంత్రి కృతజ్ఞత సభకు వెళుతున్న ఉద్యోగుల వాహనాలకు జెండా ఊపి ప్రారంభిం చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలన అధికారులు నాగరాజు,రవి వీరయ్య,వెంకన్న,మహేందర్,మహేష్ ,సౌజన్య సుందర,పలువురు ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం

ప్రజాపక్షం/నకిరేకల్ : మండలంలోని పాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరి గింది.విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా,ప్రజాప్రతిని ధులుగా వేషధారణలు వేసుకొని పాత్రలు పోషించారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయుల విద్యార్థు లకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వంటల వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు డి.ప్రభాకర్, ఎల్.నగేష్, టి.నర్సింహమూర్తి పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం

ప్రజాపక్షం/తుర్కపల్లి : మండలంలోని వేల్పుపల్లి, నాగాయపల్లి గ్రామంల్లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారు లలైన కూరేళ్ల పద్మ అశోక్, ధరవత్ మౌనిక ప్రవీణ్ లకు పట్టు వస్త్రాలు, యాట పొట్టేలును అందజేశారు. పేద ప్రజలకు సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో ప్రజాపాలన ప్రభుత్వంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇళ్లను అందిస్తున్నా మని అన్నారు. ప్రతి పేద కుటుంబం గౌరవంగా జీవించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.